నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

బుధవారం 21, జనవరి 2026


## అభివృద్ధికి చిరునామాగా అశ్వారావుపేట మార్కెట్



# షుగర్ వ్యాధిగ్రస్తులకు ఉచిత వైద్యం
# గొప్ప అవకాశం

- రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు
- యూకే ఎన్జీవో, కృష్ణరాజు కుటుంబ సభ్యులకు అభినందనలు
- మధిర పట్టణం దెందుకూరు లో యూకే, ఇండియా డయాబెటిక్ ఫుట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉప్పలపాటి వెంకట కృష్ణంరాజు మెమోరియల్ ఉచిత మెగా షుగర్ వ్యాధి చికిత్స శిబిరాన్ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం

2 లో..



**మధిర, సూర్య (మేజర్ న్యూస్)- షుగర్ వ్యాధిగ్రస్తులకు లండన్ నుంచి ప్రత్యేక వైద్యులు వచ్చి ఉచితంగా వైద్య సహాయం చేయడం గొప్ప అవకాశం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.** మంగళవారం కృష్ణంరాజు పుట్టినరోజు సందర్భంగా, మధిర పట్టణం దెందుకూరు లో యూకే, ఇండియా డయాబెటిక్ ఫుట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉప్పలపాటి వెంకట కృష్ణంరాజు మెమోరియల్ ఉచిత మెగా షుగర్ వ్యాధి చికిత్స శిబిరాన్ని డిప్యూటీ సీఎం ప్రారంభించారు.



2 లో..

## ఖమ్మం జర్నలిస్టులకు కేటాయించిన భూమికి
## సుప్రీం కోర్టు తీర్పు వర్తించదు
### మీడియా అకాడమీ చైర్మన్

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**

ఖమ్మం జిల్లాలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం గత ప్రభుత్వం ప్రత్యేక జీవో, క్యాబినెట్ ఆమోదంతో కేటాయించిన 23.02 ఎకరాల భూమికి సుప్రీంకోర్టు తీర్పు వర్తించదని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. టిడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు టి. సంతోష్ చక్రవర్తి ఆధ్వర్యంలో జిల్లా కమిటీ సమర్పించిన వినతిపత్రానికి స్పందిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. సీపీఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఖమ్మం నగరంలోని స్థానిక ఎస్.ఆర్. గార్డెన్‌లో జర్నలిస్టుల బృందాన్ని కలిసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య స్థానిక మంత్రుల స్థాయిలోనే పరిష్కారమయ్యే అంశమని, ఇందుకు తన పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు.

## ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలి
**– ఎస్పీ రోహిత్ రాజు**



2 లో..

## అశ్వారావుపేటలో పులి పంజా

- కావడిగుండ్లలో రక్తపాతం..
- ఆవు దూడను భక్షించి, రక్తం తాగి బీభత్సం!
- వణికిపోతున్న మన్యం..
- మాంసం కోసం పులి మళ్లీ వస్తుందని రేంజర్ మురళి హెచ్చరిక



2 లో..

# అభివృద్ధికి చిరునామాగా అశ్వారావుపేట మార్చాం

**-సీటు రాకముందు ప్రచారంలో హామీ ఇచ్చా**
**-గెలిచాక దళిత వాడలను అభివృద్ధి చేశాను**
**-ఎమ్మెల్యే జారే ఆదినారాయణ**



అశ్వరావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)– అశ్వరావుపేట మున్సిపాలిటీ పరిధిలో స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంగళవారం శంకుస్థాపన చేశారు. అశ్వరావుపేట మున్సిపాలిటీ పరిధిలో పేరాయి గూడెం, పేట మాలపల్లి, దొంతికుంట, కాలనీలో రూ 80 లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ మౌలిక వసతుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్య ఇస్తుందని, దళితవాడలో అభివృద్ధికి ఇచ్చిన హామీ ప్రకారం సిసి రోడ్లు నిర్మించామని, ఇందిరమ్మ ఇల్లు అర్హులందరికీ అందించామని పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు సదుపాయం, ఉచిత కరెంటు ద్వారా ఎన్నో పేద కుటుంబాలలో లబ్ది పొందారన్నారు. ఇంతవరకు అశ్వారావుపేట నియోజకవర్గాన్ని మారుమూల గ్రామంగా చూస్తూ అభివృద్ధి జరగలేదని, ఆయన ప్రచారంలో చూసిన సమస్యలు ప్రతిదీ పరిష్కరించానని, మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధికి ఆయన కట్టుబడి ఉన్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు మండల అధ్యక్షుడు తుమ్మ రాంబాబు, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, జూపల్లి రమేష్, జూపల్లి ప్రమోద్, దండా బత్తుల నరేష్, మొగల్లపు చెన్నకేశవరావు, జేష్ట సత్యనారాయణ చౌదరి, మండల నాయకులు కార్యకర్తలు తదితరు పాల్గొన్నారు.

# షుగర్ వ్యాధిగ్రస్తులకు ఉచిత వైద్యం గొప్ప అవకాశం..



ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, షుగర్ వ్యాధిగ్రస్తులకు కాళ్లకు సంబంధించిన వ్యాధి సోకిన విషయం కూడా ఆ రోగులకు తెలియదని పరీక్షలు చేయిస్తేనే తెలుస్తుందని, ఉచిత మెడికల్ క్యాంపు ద్వారా షుగర్ వ్యాధిగ్రస్తులు ముందే జాగ్రత్త పడే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రముఖ కథానాయకుడు కృష్ణంరాజు జన్మదినం సందర్భంగా ఉమ్మడి రాష్ట్రంలో వారి కుటుంబ సభ్యులు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నారు ప్రసీద చిన్ననాటి నుంచి సేవాభావంతో తన నాన్నగారి పేరిట సేవలు అందిస్తున్న ఆమెను అభినందిస్తున్నట్లు, దీవిస్తున్నట్లు తెలిపారు. సినీ నటుడు కృష్ణంరాజు కుటుంబంతో తమ కుటుంబానికి మంచి స్నేహబంధం ఉందని కృష్ణరాజు కూతురు ప్రసీద తన కుమారుడు సూర్య విక్రమాదిత్య స్నేహితులు, ఆ స్నేహభావంతో మధిర నియోజకవర్గంలో పేదల కోసం మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని కోరగా వారు వెంటనే అంగీకరించి ఇక్కడికి వచ్చి సేవలు అందించడం అభినందనీయం అన్నారు. మధిర నియోజకవర్గంలో పేదల సంఖ్య ఎక్కువగా ఉందని, వారికి వైద్య సహాయం భవిష్యత్తులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి విషయాలను ఈ క్యాంపు ద్వారా తెలియజేయడం ఆనందదాయకం అన్నారు. యునైటెడ్ కింగ్డమ్ లో ప్రసిద్ధ డాక్టర్ అయిన వేణు లండన్ నుంచి ఇక్కడికి వచ్చి



సేవలందించడం గొప్ప విషయం అన్నారు. లండన్ వెళ్లి వేణు వద్ద చికిత్స చేయించుకోవాలంటే పెద్ద మొత్తంలో ఖర్చు, సమయం పడుతుందని, కానీ వారు నేరుగా మధిరకు వచ్చి ఎటువంటి ఖర్చు లేకుండా సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని, సూర్య విక్రమాదిత్య, కృష్ణంరాజు శ్రీమతి శ్యామలాదేవి, కృష్ణంరాజు కూతురు ప్రసీద, స్పెషాలిటీ వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలి



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి,ప్రజలలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినూత్న కార్యక్రమమే అరైవ్ ఏలైవ్ 2026 అని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు.రోడ్డు ప్రమాదాలను నియంత్రించడానికి ప్రజలకు అవగాహన కల్పించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన అరైవ్ ఏలైవ్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాడు పాల్వంచలోని కే ఎల్ ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలోని విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాల్వంచ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు.పాల్వంచ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.ముందుగా కొన్ని వీడియోలు,ప్రజెంటేషన్ ద్వారా రోడ్డు భద్రతా నియమాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ హెల్మెట్ వినియోగం,సీటు బెల్ట్ ప్రాధాన్యత,డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాల గురించి వివరించారు.రోడ్డు భద్రతా నియమాలను పాటించడంలో స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే చాలావరకు రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని అన్నారు.రోడ్డుపై విధులలో ట్రాఫిక్ పోలీసులు ఉన్నా,లేకపోయినా వాహనాలను నడిపేటప్పుడు నియమ,నిబంధనలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని కోరారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను గౌరవించి తమ ప్రాణ భద్రతతో పాటు,ఇతరుల భద్రతకు కూడా సహకరించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.డ్రంక్ అండ్ డ్రైవ్,ర్యాష్ డ్రైవింగ్,సెల్?ఫోన్ డ్రైవింగ్,రాంగ్ రూట్,సిగ్నల్ జంపింగ్,ఓవర్ లోడ్ వలన కలిగే ప్రమాదాల గురించి వివరించారు. విద్యార్థి దశలో ప్రతి ఒక్కరూ తమ తల్లిదండ్రుల ఆశయాలకు తగ్గట్టుగా నడుచుకుంటూ మంచిగా చదువుకుని క్రమశిక్షణతో ఉన్నతస్థాయికి ఎదగాలని అకాక్షించారు.అనంతరం సైబర్ నేరాలపై ఎస్పీ అవగాహన కల్పించారు.అత్యాశకు పోయి త్వరితగతిన డబ్బును సంపాదించాలనే ఆలోచనతో చాలామంది సైబర్ నేరాల బారిన పడి కష్టపడి సంపాదించిన నగదును కోల్పోతున్నారని తెలిపారు.చదువుకున్నవారే ఎక్కువమంది సైబర్ నేరాలు మారిన పడుతున్నారని తెలిపారు.ఓటీపి,హనీ ట్రాప్,ఆన్లైన్ ట్రేడింగ్, సోషల్ మీడియాల ద్వారా ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాల గురించి వివరించారు.

**-గంజాయి సేవిస్తూ పట్టుబడితే జైలుకే**

ప్రభుత్వ నిషేధిత గంజాయిని ఎవరైనా సరఫరా చేస్తున్నట్లుగానీ,సేవిస్తున్నట్లు గానీ తెలిస్తే వెంటనే పోలీసువారికి సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు. చాలామంది యువత గంజాయి మత్తుకు బానిసలై తమ అమూల్యమైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ఎవరైనా గంజాయి సేవిస్తూ పోలీసులు పట్టుబడితే కేసు నమోదు చేయడమే కాకుండా జైలుకు పంపడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,జిల్లా రవాణాధికారి భూషితా రెడ్డి,మోటారు వాహనాల అధికారి వెంకట రమణ,కళాశాల చైర్మన్ నాగమణి,డైరెక్టర్ సిద్దార్థ్ రెడ్డి, పాల్వంచ సీఐ సతీష్,ఎస్సై సుమన్, సిబ్బంది పాల్గొన్నారు.



# ఖమ్మం జర్నలిస్టులకు కేటాయించిన భూమికి సుప్రీం కోర్టు తీర్పు వర్తించదు



జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు విలాసం కాదని, జీవన భద్రతకు సంబంధించిన మౌలిక అవసరమని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు టి.ఎస్. చక్రవర్తి మాట్లాడుతూ, 23.02 ఎకరాల భూమిపై సుప్రీంకోర్టు తీర్పు వర్తిస్తుందన్న అయోమయం మీడియా అకాడమీ చైర్మన్ వ్యాఖ్యలతో పూర్తిగా తొలగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు కాలయాపన లేకుండా భూమిని జర్నలిస్టులకు అప్పగించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, జిల్లా కోశాధికారి అర్వపల్లి నగేష్, (టీబీజేఏ) జిల్లా అధ్యక్షులు వందనపు సామ్రాట్ గుప్తా, వీడియో జర్నలిస్ట్ అధ్యక్షులు ఉపేందర్, జిల్లా సంయుక్త కార్యదర్శి కుంభం రవి కుమార్ , పట్టణ అధ్యక్షులు గేంటెల కుమార్, కార్యదర్శి నాయిని స్వాతి, ఎలెక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షుడు ఎలుగోటి వెంకట్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్, కార్యదర్శి మల్లెల శిల్ప, సభ్యులు చిన్నంశెట్టి రాంబాబు, కరాటే వేణు, కొండలరావు, జగదీష్, మధు, కందరబోయిన నాగకృష్ణ, శ్రీధర్, సొందుమియా, కిరణ్, పొదిలపు సంతోష్ కుమార్, రాకేష్, వేములకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అశ్వారావుపేటలో పులి పంజా

అశ్వారావుపేటఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)– –అశ్వారావుపేట మండలంలోని కావడిగుండ్ల గ్రామ అటవీ ప్రాంతం పెద్దపులి సంచారంతో అట్టుడుకుతోంది. ప్రశాంతంగా ఉండే జనావాసాల్లోకి చొరబడిన క్రూరమృగం, పశువుల మందపై విరుచుకుపడి సాగించిన మారణకాండ స్థానికులను భయాందోళనలకు గురిచేస్తోంది. గ్రామానికి చెందిన రైతు సోడెం నాగేశ్వరరావుకు చెందిన పశువుల మందపై పెద్దపులి దాడి చేసి రెండు ఆవులను అత్యంత క్రూరంగా చంపేసింది.

**–వాగు వద్ద విందు.. రక్తం తాగి వదిలేసిన పులి!**

సంఘటనా స్థలానికి చేరుకున్న అటవీశాఖ రేంజ్ అధికారి మురళి పులి దాడి జరిగిన తీరును క్షుణ్ణంగా వివరించారు. దొడ్డిలో ఉన్న పది ఆవులపై దాడి చేసిన పులి, ఐదేళ్ల వయసున్న ఒక ఆవును అక్కడే చంపి రక్తం తాగి వదిలేయగా, నాలుగేళ్ల వయసున్న ఆవు దూడను వంద మీటర్ల దూరం లాక్కెళ్లి, సమీపంలోని వాగు వద్ద దాని మాంసాన్ని భక్షించి అక్కడే సేదతీరి వెళ్లింది. సాధారణంగా పెద్దపులి తాను వేటాడిన జంతువు మాంసం కొంచెం ముగిగిన తర్వాత తినడానికి ఇష్టపడుతుందని, అందుకే చంపిన ఆవు మాంసం కోసం పులి రెండు రోజుల వ్యవధిలో మళ్లీ అదే ప్రాంతానికి తిరిగి వచ్చే అవకాశం ఉందని రేంజర్ మురళి స్పష్టం చేశారు.

**–పాపికొండల నుంచి రాక.. కెమెరా ట్రాప్స్‌తో నిఘా!**

అటవీ శాఖ అధికారులు ఘటనా స్థలంలో పులి పాదముద్రలను గుర్తించి, అది పెద్దపులేనని అధికారికంగా నిర్ధారించారు. ఆంధ్రప్రదేశ్ సరిహద్దులోని పాపికొండల నేషనల్ పార్క్ ప్రాంతం నుండి ఈ పులి వచ్చి ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు. ఒకటి కంటే ఎక్కువ పులులు ఉండవచ్చని గ్రామస్థులు అనుమానం వ్యక్తం చేస్తుండటంతో, అటవీ శాఖ కెమెరా ట్రాప్స్‌ను ఏర్పాటు చేసి నిఘా పెంచింది. పులి దాడి నుండి తృటిలో తప్పించుకుని గాయాలతో ఇంటికి చేరిన మరో ఆవుకు తక్షణమే వైద్య సహాయం అందిస్తామని అధికారులు భరోసా ఇచ్చారు.

**–తొమ్మిది గ్రామాలకు హై అలర్ట్.. ప్రజలు అప్రమత్తం**

పులి సంచారం స్థిరంగా ఉన్న నేపథ్యంలో కావడిగుండ్ల పరిసరాల్లోని తొమ్మిది గ్రామాల ప్రజలను అటవీశాఖ అప్రమత్తం చేసింది. పశువుల కాపరులు తమ మందలను అటవీ ప్రాంతానికి సమీపంలోకి తీసుకెళ్లవద్దని, రాత్రి వేళల్లో పశువులను ఇళ్ల వద్దే సురక్షితమైన పాకల్లో ఉంచుకోవాలని రేంజర్ మురళి విజ్ఞప్తి చేశారు. చీకటి పడ్డాక ప్రజలు ఒంటరిగా అటవీ మార్గాల్లో ప్రయాణించవద్దని, అత్యవసరమైతే పది మంది గుంపులుగా వెళ్లి జాగ్రత్తలు పాటించాలని సూచించారు. బాధితులకు త్వరగా నష్టపరిహారం అందేలా చర్యలు చేపడతామని హామీ ఇవ్వడంతో పాటు, పులి కదలికలను కనిపెట్టడానికి ప్రత్యేక బృందాలను రంగంలోకి దించినట్లు వెల్లడించారు.





# వందేమాతర గేయం ఫోటో ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం







ఇల్లందు ఆర్సి ,సూర్య (మేజర్ న్యూస్)–వందేమాతరం గేయానికి 150 ఏళ్ల నిండిన సందర్భాన్ని గుర్తుచేసే అరుదైన చిత్రాలతో పాటు భారత రాజ్యాంగ రచన ఘట్టాలను తెలియజేసేలా కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య మంగళవారం సింగరేణి బ్లాక్ డైమండ్ గ్రౌండ్‌లో ప్రారంభించారు. అనంతరం అయన మాట్లాడుతూ వందేమాతరం అనేది కేవలం ఒక గీతం కాదని, అది భారత స్వాతంత్ర్య పోరాటానికి ప్రాణం పోసిన త్యాగస్ఫూర్తి, దేశభక్తి, జాతీయ ఐక్యతకు ప్రతీక అని పేర్కొన్నారు. వందేమాతరం నినాదం భారతీయుల ఆత్మగౌరవానికి, స్వాతంత్ర్య ఉద్యమంలో వారి తపన–త్యాగాలకు ప్రతిరూపమని పేర్కొన్నారు.సుమారు 150 సంవత్సరాల క్రితం మహాకవి బంకించంద్ర చటర్జీ రచించిన వందేమాతరం గీతం భారతమాత ఔన్నత్యం, ఆధ్యాత్మిక వైభవం, సాంస్కృతిక గొప్పతనాన్ని ప్రతిబింబిస్తుందని తెలిపారు. బ్రిటిష్ పాలకుల "విభజించి పాలించు" విధానానికి వ్యతిరేకంగా దేశ ప్రజలను ఏకం చేసిన శక్తి వందేమాతరమేనని, కులం, మతం, ప్రాంత భేదాలు మరిచి "దేశమే ప్రథమం" అన్న భావనను పెంపొందించిందని ఆయన అన్నారు.1938లో నాటి హైదరాబాద్ సంస్థానంలో ప్రారంభమైన వందేమాతర ఉద్యమాన్ని నిజాం ప్రభుత్వం నిషేధించిన విషయాన్ని గుర్తు చేసిన ఆయన మహనీయుల త్యాగాలను కొనియాడారు. విద్యార్థినులు, యువ?తులు విద్య, కెరీర్ పై దృష్టి సారించి విజయం సాధించాలని సూచించారు.ఈసందర్భంగా వివిధ కళాశాలలు, పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలకు ఎమ్మెల్యే బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ వి కృష్ణయ్య,సీబీసీ ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి బి.తరుణ్ కుమార్, సీబీసీ అసిస్టెంట్ డైరెక్టర్ కోటేశ్వర్‌రావు, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, పురపాలక మాజీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్ళు, అధ్యాపకులు, సిబ్బంది, వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా వందేమాతరం 150 ఏళ్ల వేడుకలు

**–సింగరేణి హై స్కూల్ లో భారత రాజ్యాంగంపై ఫోటో సమాచార ప్రదర్శన**

**–ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఇల్లందు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు**






ఇల్లందు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)–ప్రభుత్వ డిగ్రీ కళాశాల,ఇల్లందు ఎనచవతీతీచసచవతీతీచస్ విద్యార్థులు,కేంద్ర సమాచార విభాగం,సమాచార మరియు ప్రసార మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం, నల్గొండ ఫీల్డ్ ఆఫీస్ ఆధ్వర్యంలో సింగరేణి మైదానంలో నిర్వహించారు. ఈ సందర్భంగా " 150 ఏళ్ల భారత స్వాతంత్ర పోరాట శంఖారావం వందేమాతరం" అనే అంశంపై ఏర్పాటు చేసిన ఫోటో సమాచార ప్రదర్శనను సందర్శించారు.జి. కోటేశ్వరరావు, అసిస్టెంట్ డైరెక్టర్, సీబీసీ, నల్గొండ ఫీల్డ్ ఆఫీస్, వందేమాతరం జాతీయ గేయం చారిత్రక నేపథ్యం,దాని జాతీయ ప్రాముఖ్యత గురించి వివరించారు. స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో వందేమాతరం గేయం ప్రజల్లో దేశభక్తిని రగిలించి, భాష, ప్రాంతం, సంస్కృతి భేదాలను అధిగమించి ఐక్యతకు ప్రతీకగా ఎలా నిలిచిందో ఆయన వివరించారు.అదేవిధంగా భారత రాజ్యాంగం ప్రజాస్వామ్యం, సమానత్వం, న్యాయం, మౌలిక హక్కులను ఎలా పరిరక్షిస్తుందో వివరించారు.దేశభక్తి మరియు జాతీయ ఉద్యమాల్లో మహిళల పాత్ర అత్యంత కీలకమైందని, స్వాతంత్ర్య సమరంలోనూ, దేశ నిర్మాణంలోనూ మహిళల సేవలు విశేషమని, రాజ్యాంగం మహిళలకు సమాన హక్కులు, గౌరవం కల్పించిందని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమం ముగింపు సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు సర్టిఫికెట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో తొడేటి రాజు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్, బి.సరిత, గణితశాస్త్రం అసిస్టెంట్ ప్రొఫెసర్, టి.సురేంద్ర కుమార్, కామర్స్ లెక్చరర్ పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.ఈ సందర్శన విద్యార్థుల్లో దేశభక్తి భావనను, రాజ్యాంగ విలువలపై అవగాహనను మరింత బలపరిచిందని కళాశాల బృందం తెలిపారు. ద

# సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రతిష్ఠ మహోత్సవం

**–మడత దంపతులను ఆహ్వానించిన సారిక చౌదరి**



ఇల్లందు ఆర్సి, సూర్య (మేజర్న్యూస్) –స్థానిక 13వ వార్డు కొత్త కాలనీలో నేడు ప్రతిష్టించనున్న సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రతిష్ట మహోత్సవానికి ఇల్లందు మున్సిపల్ మాజీ చైర్మన్ మడత రమా వెంకట్ గౌడ్ ను ఆలయ పూజారి దండు సారయ్య ( సారిక చౌదరి) మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ మేరకు ఏక్తా హౌస్‌లో రమను కలిసిన సారిక గద్దెల వద్దకు వచ్చి ప్రత్యేక పూజలను చేయవలసిందిగా కోరారు. 21న సరళమ్మ గద్దె ప్రతిష్ట, 22న సమ్మక్క గద్దె ప్రతిష్ట కార్యక్రమం ఉంటుందని, 23న అమ్మవార్లకు పసుపు కుంకుమ, బోనాలు, పెద్ద ఎత్తున ఊరేగింపు కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అదేవిధంగా భక్తులు ఎత్తు బంగారాన్ని కూడా గద్దెల వద్ద దేవతలకు సమర్పించుకోవచ్చునని అన్నారు.

# వార్డులలో ఉపసర్పంచ్ విస్తృత పర్యటన

**–పిచ్చి మొక్కలను తొలగించాలని స్థల యజమానులకు విజ్ఞప్తి**

మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)– మణుగూరు మండలం సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలో గల 4వ వార్డులో ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ విస్తృతంగా పర్యటించి ఖాళీ స్థలాల్లో పెరిగిన పిచ్చి మొక్కల వల్ల పారిశుద్ధ సమస్యలు ఏర్పడటంతో పాటు పందులు మరియు విష సర్పాలు ఇళ్లల్లోకి వచ్చే ప్రమాదం ఉన్నందున స్థల యజమానులను ప్రత్యక్షంగా కలిసి పిచ్చి మొక్కలను తొలగించాలని విజ్ఞప్తి చేయడంతో పాటు పారిశుద్ధ్య సమస్య వల్ల వచ్చే అనారోగ్య సమస్యల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో సమితి సింగారం గ్రామ పంచాయతీ 4వ వార్డు సభ్యులు ఉకే కృష్ణవేణి, 5వ వార్డు సభ్యులు కొలపిన్ని మానస,10వ వార్డు సభ్యులు ఎస్ కే రహీం పాషా, కాంగ్రెస్ పార్టీ మాజీ వార్డు సభ్యులు గద్దల ఆదిలక్ష్మి, నాయకులు బొజ్జా త్రిమూర్తులు, ఎండి యాకూబ్ అలీ, భాగం రవి, ఎస్ కే ఇస్మాయిల్ పాషా, డేవిడ్ సన్ పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# మద్యం మత్తులో వాహనాలు నడపొద్దు

**–ప్రమాదాలపై అవగాహన కల్పించిన డిఎస్పీ**




మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)–మద్యం మత్తులో వాహనాలను నడపొద్దని డిఎస్పీ వంగ రవీందర్ రెడ్డి అన్నారు. మణుగూరు పట్టణంలో ప్రమాదాల నివారణ లక్ష్యంగా చేపట్టిన 'ఎరైవ్ ఎలైవ్' కార్యక్రమంలో భాగంగా మంగళవారం మణుగూరు డిఎస్పీ మరియు సిఐ నాగబాబులు కలిసి మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రమాదాలకు ఎక్కువగా అవకాశం ఉన్న హాట్‌స్పాట్ ప్రాంతాన్ని గుర్తించి అక్కడే ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, ద్విచక్ర వాహనదారులు, ఇతర వాహనదారులకు మద్యం సేవించి వాహనం నడపడం వల్ల జరిగే ప్రమాదాలు, ప్రాణ నష్టం, కుటుంబాలపై పడే ప్రభావం గురించి వివరించారు. అంతేకాకుండా గతంలో మద్యం మత్తులో వాహనాలు నడిపి ప్రమాదాలకు గురైన వారి అనుభవాలను (టెస్టిమోనీలు) ఉదాహరణగా తెలియజేస్తూ ప్రజల్లో చైతన్యం కలిగించారు. మద్యం సేవించి వాహనం నడిపితే విధించే జరిమానాలు, శిక్షలు, చట్టపరమైన పరిణామాలు గురించి స్పష్టంగా వివరించారు.అవగాహన కార్యక్రమంలో సుమారు 50 మంది స్థానికులు, వాహనదారులు పాల్గొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రమాదాలను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అధికారులు తెలిపారు.




# దండా బత్తుల వారి వీధిలో ప్రారంభమైన ఇందిరమ్మ చీరల పంపిణీ

**–హాజరైన దండా బత్తుల ఆదిలక్ష్మి**

అశ్వారావుపేటటౌన్, సూర్య(మేజర్న్యూస్)–మున్సిపాలిటీ పరిధిలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు, ఇందిరమ్మ చీరాల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ పలు ప్రాంతాలలో ప్రారంభించారు.ఈ క్రమంలో అశ్వారావుపేట దండా బత్తుల వారి వీధిలో మాజీ వార్డ్ మెంబర్ దండా బత్తుల ఆదిలక్ష్మి మంగళవారం దండా బత్తుల వారి వీధిలో ఉన్నటువంటి మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ గతంలో మూడుసార్లు వార్డ్ మెంబర్ గా గెలిచిన దండా భక్తుల ఆదిలక్ష్మి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల యువ నాయకులు దండా బత్తుల నరేష్, కొట్టే శ్రీనివాసరావు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



# కాంట్రాక్టర్ దుశ్చర్య.. యువకుడి మృతి?

-ఏ నిబంధన ప్రకారం రహదారుల నిర్మాణం
-అధికారులు విచారణ చేపట్టాలి
-రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ





మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)- మణుగూరు మండలంలోనీ విజయనగరం ఇసుక ర్యాంపులో బడా బాబుల, కాంట్రాక్టర్ల హవా జోరుగా నడుస్తోందని రేణుక అక్షర మండల కమిటీ అధ్యక్షురాలు పూనెం సరోజ ఆరోపించారు. మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ ఇసుక ర్యాంపుల్లో ఇసుక తీసుకెళ్లేందుకు లారీలకు దారులు వేయడం ఏ నిబంధన ప్రకారం జరుగుతుందో చెప్పాలని డిమాండ్ చేశారు. నిత్యం పర్యవేక్షిస్తున్నామని చెప్పే టిజిఎండిసి అధికారులకు గోదావరి తల్లిని ఇబ్బందులకు గురి చేసే విధంగా ఏర్పాటు చేసిన రహదారులు కనిపించట్లేదా అని ప్రశ్నించారు.గోదావరిలో ఇసుక నాణ్యత పరిశీలన కోసం తీసిన గుంతలు తిరిగి పూడ్చకపోవడం వల్లే యువకుడి మృతి చోటు చేసుకుందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి అని చెప్పారు.ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే పని వారికి కనీసం రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఎక్కడో పుట్టి పొట్ట కూటి కోసం వచ్చిన వారికి పని సమయంలో రక్షణ లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా సొసైటీల్లోకి చొరబడిన బడా కాంట్రాక్టర్ల కు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. స్థానిక యువతకు ఉపాధి కల్పించాల్సిన ర్యాంపులు శ్రమ దోపిడీ కేంద్రాలుగా మారాయన్నారు.ఏజన్సీ ఏరియాలో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా, బడా కాంట్రాక్టర్ ను తరిమికొట్టేందుకు కదిలి రావాలని ఆదివాసీ సంఘాలు,దళిత సంఘాలు ఈ ఘటనపై వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. స్థానిక కలెక్టర్ ఈ ఘటనపై వెంటనే స్పందించి విచారణ చేపట్టాలని ఆమె కోరారు.ఇతర రాష్ట్రాల నుంచి ఉపాధి కోసం వచ్చి మృతి చెందిన బాధితుడి కుటుంబానికి న్యాయం జరగాలంటే పారదర్శక విచారణ తప్పనిసరిగా జరగాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై రెవెన్యూ, పోలీసు,మైనింగ్ శాఖలతో సంయుక్త విచారణ జరపాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు ఎండి షబానా,కోరి శ్యామల, కన్నాపురం వసంత ,రెడ్డిబోయిన రేణుక , బాడిష పార్వతి, సౌజన్య డాకూరి తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్సి ఫిట్మెంట్ ను వెంటనే ప్రకటించాలి

-టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జోగ రాంబాబు



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)**-రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు రెండున్నర సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న పిఆర్సి పిట్మెంట్ ను వెంటనే ప్రకటించాలని టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జోగ రాంబాబు ప్రభుత్వాన్ని కోరారు. మండల పరిధిలోని శంభునిగూడెం ప్రభుత్వ గిరిజన బాలుర పాఠశాలలో ఉపాధ్యాయులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖలో పండిట్ పీఈటి పోస్టులను అప్గ్రేడ్ చేసి పదోన్నతులు కల్పించాలని, సిఆర్టి లను రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సిఆర్టిలకుమినిమం టైం స్కేల్ ఇవ్వాలని, సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులకు సమ్మె కాలంలో ఇచ్చిన హామీల ప్రకారం సమ్మె కాలానికి జీతం ఇవ్వాలని అన్నారు. పెండింగ్ డి ఏ లను విడుదల చెయ్యాలని,రెండు సంవత్సరాలు దాటిన సరెండర్ లీవ్స్, జిపిఎఫ్ పార్ట్ ఫైనల్ లోన్స్ ను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గుమ్మడి సమ్మయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, మండల నాయకులు డి నరసింహారావు, నారాయణ, నాగేశ్వరరావు, రాణి, రామయ్య, రాము, రమేష్, విజయ్, రవి పాల్గొన్నారు.

# ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం డైరీ ఆవిష్కరించిన తహసిల్దార్

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం పాల్వంచ డివిజన్ కార్యాలయంలో 2026 నూతన డైరీని పాల్వంచ తహసిల్దార్ ధారా ప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. వయోభారాన్ని లెక్కచేయకుండా వీరు చేస్తున్న పలు సంక్షేమ కార్యక్రమాలు పలువురికి ఆదర్శంగా నిలుస్తాయని తన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు షింతోజు బ్రహ్మ రావు, కార్యదర్శి షాబుద్దీన్ ఖాన్, ట్రెజరర్ కన్నయ్య, సంఘ నాయకులు వెంపటి మురళి, బత్తుల వెంకటేశ్వర్లు, సుందర్ రావు, బుర్ర జయమ్మ, జార బిక్షం, తదితరులు పాల్గొన్నారు.



# సిపిఐ లో పలువురి చేరిక

- కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రావులపల్లి రవి





భద్రాచలం ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)- భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)లో పలువురు చేరారు.సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు రావులపల్లి రవికుమార్ మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో వారికి కండువాలు కప్పి సిపిఐ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందేళ్ళ సిపిఐలో చేరేశీదుకు యువత ఉత్సాహం చూపడం అభినందనీయం అన్నారు. పార్టీలో చేరిన వారు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేయాలని, ఉద్యమాలు నిర్వహించేందుకు ముందుకు వచ్చే వారికి పార్టీ అండదండలు మెండుగా ఉంటాయని చెప్పారు. ప్రభుత్వ పథకాలు అసలైన పేదలు దరిచే రేశీదుకు కమ్యూనిస్టులు పాటుపడాలని, అప్పుడే ఎర్ర జెండా కింద పనిచేసిన సంతృప్తి దక్కుతుందని తెలిపారు. ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి కంభం మెట్టు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కాట సత్యం, మధార్,సి హెచ్ రిషి, భీమల సురేష్, పిడియాల మధు, రేసు సబిత,రాగుల జ్యోతి పార్టీలో చేరగా, పట్టణ కన్వీనర్ మారెడ్డి శివాజీ, ఏపూరి వెంకటేశ్వరరావు, ఎస్వీఎస్ నాయుడు, కొండబాబు, మహేష్ త్రిమూర్తులు, రామారావు, వెంకన్న, మహేష్, బాలరాజు, ఉమా దేవి తదితరులు పాల్గొన్నారు.

# స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ లో ఘనంగా రాజ్యాంగ అవగాహన సదస్సు



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మార్కెట్ ఏరియాలో గల స్టార్ చిల్డ్రన్ హైస్కూల్లో ఐహెచ్ఆర్ఏ పాల్వంచ మండల ప్రెసిడెంట్ గుంట్రు వేణు ఆధ్వర్యంలో రాజ్యాంగ అవగాహన సదస్సును మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐ హెచ్ ఆర్ ఏ జిల్లా ప్రెసిడెంట్ డాక్టర్ మారెల్ల విజయ్ కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగం అని రాజ్యాంగం ప్రతి పౌరునికి స్వేచ్ఛ సమానత్వం సమ న్యాయం కల్పిస్తుందని వివరించారు.రాజ్యాగంలో పొందుపరిచిన మౌలిక హక్కులు బాధ్యతలు విద్యార్థులు తప్పనిసరిగా తెలుసుకోవాలని సూచించారు. రాజ్యాంగ విలువలను ఆచరణలో పెట్టినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు చిన్న వయసు నుండే రాజ్యాంగ పట్ల అవగాహన కలిగి ఉంటే బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదుగుతారని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల రెస్పాండెంట్ జి భాస్కరరావు ప్రిన్సిపాల్ జి శ్రీనివాస్ రెడ్డి పాఠశాల సిబ్బంది పాత్రికేయులు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ శక్తులు పార్లమెంటరీ డెమోక్రసీకి సవాల్ విసురుతున్నాయి

**-ఫాసిస్టులు, క్యాపిటలిస్టులకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలు చేద్దాం,-తెలంగాణ సాయుధ పోరాటం ప్రపంచానికి కొత్త సందేశాన్ని ఇచ్చింది**

**-ఖమ్మంలో సిపిఐ జాతీయ సెమినార్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**









**ఖమ్మం (సూర్య బ్యూరో):**
మతం అనే సెంటిమెంటు పేరుతో ప్రస్తుతం దేశంలో ఆర్థిక, సామాజిక అంశాలను తప్పుదోవ పట్టించి కార్పొరేట్ , ఫాసిస్టు శక్తులు పార్లమెంటరీ డెమోక్రసీకి ఛాలెంజ్ విసురుతున్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం ఆయన ఖమ్మం జిల్లా కేంద్రంలో సిపిఐ శత వసంతాల సందర్భంగా ఏర్పాటు చేసిన జాతీయ సెమినార్ లో ప్రసంగించారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి చాలెంజ్ విసురు తున్న కార్పొరేట్ శక్తులను, దేశంలో ఆర్థిక సామాజిక అంశాలను తప్పుదోవ పట్టిస్తున్న ఆశక్తుల ను ఐక్య పోరాటాల ద్వారా అడ్డుకట్ట వేద్దాం కలసి ముందుకు పోదామని వామపక్ష పార్టీలకు డిప్యూటీ సీఎం పిలుపునిచ్చారు. దోపిడీ వర్గాలు, దోపిడీకి గురయ్యే వర్గాల మధ్య కాకుండా దేశంలో మారిన రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా వామపక్షాలు ముందుకు కదలాలి అన్నారు. వర్గ పోరాటం ద్వారానే సోషలిజం సాధ్యమని కార్లు మార్క్స్ చెప్పాడు కానీ భారతదేశ మార్క్స్ అంచనాలకు మినహాయింపుగా మిగిలింది భారతదేశ సమాజం వర్గాలపై కాకుండా కులాలపై నిర్మితమైందని జర్మన్ ఫిలాసఫర్ మార్క్స్ వెబర్ స్పష్టంగా చెప్పాడని సెమినార్లో డిప్యూటీ సీఎం వివరించారు. వర్గ పోరు అనేది లేకుండా చేసి పార్లమెంటు వ్యవస్థ ప్రశ్నార్థకమైన నేపథ్యంలో కమ్యూనిస్టుల పాత్ర ఈ దేశంలో చాలా ప్రముఖమైనదని తెలిపారు. ఖమ్మం జిల్లా అనేక రకాల భావజాలాల వ్యాప్తికి ఆహ్వానం పలుకుతుంది, ఆతిథ్యానికి మారుపేరు ఖమ్మం, దేశవ్యాప్తంగా ఉన్న వామపక్షా నేతలు ఖమ్మం జిల్లాలో సమావేశం కావడానికి హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నానని, అభినందిస్తున్నానని తెలిపారు. 100 సంవత్సరాల సిపిఐ చరిత్రలో ఎన్నో త్యాగాలు, ఆటుపోట్లు ఉన్నాయి ఈ దేశానికి స్వాతంత్రం సాధించడంలో సిపిఐది ప్రముఖస్థానం అన్నారు.

భారతదేశం అంతటికీ 1947లో స్వాతంత్రం వస్తే తెలంగాణ ప్రాంతానికి ఒక సంవత్సరం తర్వాత స్వాతంత్రం సిద్ధించింది నిరంకుశ నిజాం రాజును వ్యతిరేకించి కమ్యూనిస్టులు చేసిన సాయుధ పోరాటం ప్రపంచానికి కొత్త సందేశాన్ని ఇచ్చింది అని వివరించారు. భూమికోసం, భుక్తి కోసం, పేదల విముక్తి కోసం.. దున్నేవానిదే భూమి, గ్రంథాలయ ఉద్యమం వంటి గొప్ప పోరాటాలతో తెలంగాణ విలసిల్లింది అన్నారు. ప్రధానంగా ఖమ్మం, నల్లగొండ, వరంగల్ జిల్లాలో ఏ ఇంటి తలుపు తట్టిన ఒక పోరాట గాధ వినిపిస్తుంది అన్నారు. కాంగ్రెస్ పాలకులు బూర్గుల రామకృష్ణారావు 1950లో కౌలు గారి చట్టాన్ని తీసుకువచ్చారు, ఆ తర్వాత అందులో 19 70లో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం భూ సంస్కరణల చట్టం, పేదల అభివృద్ధికి 20 సూత్రాల పథకం, బ్యాంకుల జాతీయ కరణ, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం, సమాచార హక్కు చట్టం వంటి గొప్ప చట్టాలను వామపక్ష పార్టీల సహాయంతో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఈ దేశంలో రాష్ట్రంలో తీసుకు రాగలిగాయి అన్నారు. రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది లేదంటే సగటుకు మనిషికి హక్కులు దక్కకుండా పోతాయి, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఓటు హక్కును నాశనం చేస్తుంది, రాజ్యాంగంలో మార్పుల కోసం ప్రయత్నాలు చేస్తుంది కాంగ్రెస్, వామపక్ష పార్టీలు కలిసి ఈ దేశంలో సుదీర్ఘ రాజకీయ ప్రయాణం చేయాల్సిన అవసరం ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు గుర్తు చేశారు.

# ఐఎన్టీయూసీ జనరల్ సెక్రటరీగా క్రాంతి కుమార్ , ఏరియా వైస్ ప్రెసిడెంట్ గా కోటేశ్వరరావు నియామకం...

**-ఉత్తర్వులు జారీ చేసిన సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్.**





**సత్తుపల్లి ,సూర్య మేజర్ న్యూస్ జనవరి 20.**
సింగరేణిలో నూతనంగా ఏర్పాటైన సత్తుపల్లి ఏరియా ప్రస్తుత వైస్ ప్రెసిడెంట్ తీగల క్రాంతి కుమార్ ను ఐఎన్టియుసి సెంట్రల్ కోర్ కమిటీ జాయింట్ జనరల్ సెక్రటరీగా , సత్తుపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ గా కోటేశ్వరరావును నియమిస్తున్నట్లు ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఐఎన్టీయూసీ యూనియన్‌ను మరింత బలోపేతం చేయడంతో పాటు , కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు. అలాగే ప్రతి కార్మికుడికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి , వారి సమస్యలను యాజమాన్య దృష్టికి తీసుకెళ్లే బాధ్యతను సమర్థంగా నిర్వర్తించి యూనియన్ బలోపేతం కోసం కృషి చేయాలని కోరారు. క్రాంతి కుమార్ , కోటేశ్వర్ రావులు తమపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యత అప్పగించిన యూనియన్ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా అధ్యక్షులు డా. జి. సంజీవ రెడ్డి , సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ , స్థానిక శాసనసభ్యులు మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ , సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ మరియు కొత్తగూడెం వైస్ ప్రెసిడెంట్ రజాక్ లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా, కార్మికుల సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలు, భద్రతా ప్రమాణాల మెరుగుదల కోసం యూనియన్ తరపున నిరంతరం పోరాటం చేస్తానని తెలియజేశారు.

# సేంద్రియ వ్యవసాయ ఉద్యమంకు కమ్యూనిస్టుల మద్దతు

**-సమాజంను పట్టిపీడిస్తున్న ఎరువులను నిరోధించాలి**

**-సీపీఐ జాతీయ కంట్రోల్ కమీషన్ చైర్మన్ కె. నారాయణ**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
సేంద్రియ వ్యవసాయం తోనే ప్రజలు ఆరోగ్యవంతులుగా ఉంటారని...అందు కోసం జరిగే ఉద్యమం కు కమ్యూనిస్టుల మద్దతు ఉంటుందని సీపీఐ జాతీయ కంట్రోల్ కమీషన్ చైర్మన్ కె.నారాయణ పేర్కొన్నారు.మండల కేంద్రంలో సిద్ధార్థ యోగ విద్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... వ్యవసాయం లో మార్పులు రావాలని కోరారు.గత వ్యవసాయం వైభవం రావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.. ప్రస్తుత వ్యవసాయం కార్పోరేట్ కంపెనీలకు, హస్పిటల్స్ కు ఉపయోగపడుతుందని అన్నారు.సమాజం ను పట్టిపీడిస్తున్న ఎరువుల ను నిరోదించాలని సూచించారు.చిన్నజీయర్ స్వామి లౌకిక ఆలోచనలు ఉన్న వ్యక్తి అన్నారు.తాను ఈ కార్యక్రమం కు వచ్చినందుకు విమర్శలు చేయవచ్చును...కానీ వాటిని నేను లెక్క చేయను అన్నారు.తాను చివర వరకు కమ్యూనిస్టు గానే ఉంటానని అన్నారు. సుఫల యాత్రకు తాము సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు.ఈ విలేకరుల సమావేశంలో ఆర్టిఐ కమిషనర్ పీవీ శ్రీనివాస్,నల్లమల్ల వెంకటేశ్వరరావు,సిపిఐ జిల్లా నాయకులు కర్నాటి భాను ప్రసాద్,మండల కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు,సహాయ కార్యదర్శి మల్లిబోయిన ఉపేందర్,బాలిన కృష్ణంరాజు,పోలంపల్లి నారాయణ,కనకబండి సీతారాములు,పి శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# టెట్ పై చట్ట సవరణ చేయాలి

**:ఆల్ ఇండియా జాక్టో వర్కింగ్ ప్రెసిడెంట్ కత్తి నరసింహారెడ్డి**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
విద్యాహక్కు చట్టం అమలు తేదీకిముందు నియామకమైన ఉపాధ్యాయులు రెండేళ్ల లో టెట్ పాస్ కావాలని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో వచ్చే నెల జరిగే పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో టెట్పై చట్ట సవరణ చేయాలని ఆల్ ఇండియా జాక్టో వర్కింగ్ ప్రెసిడెంట్ కత్తి నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. ఖమ్మం పట్టణంలోని యస్టీయు భవన్లో జరిగిన సంఘ కార్య వర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపుని వ్వాలని కోరుతూ ఫిబ్రవరి 5న ఆల్ ఇండియా జాక్టో అధ్వర్యంలో తలపెట్టిన చలో పార్లమెంట్ను విజయవంతం చేయాలని కోరారు. కేంద్ర ప్రభు త్వం సుప్రీం కోర్టులో రివ్యూ పిటిషన్ వేయాలన్నారు. జాతీయ ఉపాధ్యాయ శిక్షణా సంస్థ నిర్లక్ష్యంతో ఇలాంటి తీర్పు వచ్చిందని పేర్కొన్నారు. తీర్పు వచ్చి నాలుగు నెలలు అయినా, దేశ వ్యాప్తంగా ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరికాదన్నారు ఈదే సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఖమ్మంజిల్లా అధ్యక్షులు దొడ్డా వరప్రసాదరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఉద్యోగులకు 51శాతం ఫిట్మెంట్తో పీఆర్సీ అమలు చేయాలని రాష్ట్ర సంఘ అధ్యక్షులు సదానందగౌడ్ డిమాండ్ చేశారు. ఉద్యోగుల ఆరోగ్య కార్డులు జారీ చేసి, సక్రమంగా అమలు చేయాలన్నారు. సీపీఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ ఉద్యోగులకు 90 శాతం డీఏ ఏరియర్స్ 30 వాయిదాలలో చెల్లించే విధానం సరికాదన్నారు. ఉపాధ్యాయ సర్వీసు రూల్స్ రూపొం దించి, అన్ని రకాల పదోన్నతులు కల్పిం చాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లుల క్లియ రెన్స్ కోసం నెలకు రూ. 1,500 కోట్లు కేటాయిం చాలన్నారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి, ఆర్థిక కార్యదర్శులు కరామత్ అలీ, శ్రీధర్?బాబు కార్యదర్శులు దొడ్డా వెంకటేశ్వరరావు, అల్తాఫ్, బోణాల వెంకటేశ్వరరావు, అసోసియేట్ అధ్యక్షులు మాలిని, రాము, శ్రీకాంత్ మరియు మహిళా కార్యదర్శి జానకిరాణి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మరియు అన్ని మండలాల అధ్యక్షకార్యదర్శులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హెడ్ క్వార్టర్ కార్యదర్శి కరుణాకర్ మరియు ఇతర జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు అతిథులుగా పాల్గొన్నారు.

# మహిళలందరికీ ఇందిరమ్మ చీరలు..

**– రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు**
**-మధిర మున్సిపాలిటీలో నేడు పదివేల చీరల పంపిణీ**
**-ఏడాదిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తి**







ఖమ్మం (సూర్య బ్యూరో):
స్వయం సహాయక సంఘాల మహిళలకే కాకుండా అర్హులైన మహిళలందరికీ ఇందిరమ్మ చీరల పంపిణీ జరుగుతుందని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం మధిర మున్సిపాలిటీ పరిధిలోని జిలుగుమాడు డివిజన్లో డిప్యూటీ సీఎం చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మంగళవారం నాడే మధిర మున్సిపాలిటీ పరిధిలో 10,272 చీరల పంపిణీ జరుగుతుందని తెలిపారు. మధిర మున్సిపాలిటీ పరిధిలో ఐదు వేల మంది స్వయం సహాయక సభ్యులు ఉన్నారని, మరో 5000 మంది చేరాల్సిన అవసరం ఉందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా చేరితే వడ్డీ లేని రుణాలతో పాటు అనేక ఆర్థిక ప్రయోజనాలు కలుగుతాయన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ఏడాది కాలంలో పూర్తి అవుతాయని, సుచి శుభ్రత తో కూడిన నగరంగా మధిరను మార్చడమే తన లక్ష్యమని డిప్యూటీ సీఎం తెలిపారు. కొత్త ఇల్లు కట్టుకునేటప్పుడు ఇసుక, కంకర, సిమెంటు వస్తువులు పనులతో వాతావరణం గందరగోళంగా ఉంటుందని, ఇల్లు పూర్తయిన తర్వాత హాయిగా అనిపిస్తుందని అదేవిధంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల క్రమంలో కొంత ఇబ్బంది కలుగుతుందని అందరూ గుర్తించి, సహకరించాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇళ్లలోని మరుగుదొడ్ల నుంచి వచ్చే కలుషిత నీరు పైపుల ద్వారా బయటికి పంపించి ట్రీట్మెంట్ చేస్తారని ఈ క్రమంలో రోడ్లు పగలగొట్టి మధ్యలో పైపులు వేయడం తప్పదని తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తయిన తర్వాత మధిర పట్టణం మొత్తం కొత్త సిసి రోడ్ల నిర్మాణం చేస్తామని తెలిపారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, రేషన్ కార్డ్ ఆధారంగా మధిర పట్టణంలోని 22 వార్డుల్లో 10272 ఇందిరమ్మ చీరెల పంపిణీ మంగళవారం జరగనున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్క మహిళకు ఇంటింటికి తిరిగి ఇంటి వద్దనే ఇందిరమ్మ చీరెలు అందజేయనున్నట్లు తెలిపారు. మహిళల ఆత్మగౌరవం పెంచి, ముందుకు వెళ్లే విధంగా చర్యలు చేపడుతున్నట్లు అదనపు కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో మధిర మునిసిపల్ కమీషనర్ సంపత్ కుమార్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఏ. శ్రీనివాస్, ఇడి ఎస్సి కార్పొరేషన్ నవీన్ బాబు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 25న జరిగే గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం మహాసభను జయప్రదం చేయండి

**-గ్రామీణ వైద్యుల హక్కుల సాధన కొరకే మహాసభ ఏర్పాటు**
**-వాల్ పోస్టర్లు విడుదల చేసిన జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పిట్టల నాగేశ్వరరావు అనంతారావు వెంకటాచారి**





ఖమ్మం సూర్య టౌన్ న్యూస్
నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యుల హక్కుల సాధన కొరకే ఈనెల 25న ఖమ్మం పట్టణంలోని కృష్ణ ఫంక్షన్ హాల్ లో 24వ మహాసభను నిర్వహిస్తున్నట్లు గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం ఖమ్మం పట్టణంలోని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే 24వ మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ వాల్పోస్టర్లు,బ్రోచర్లను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల పల్లెలలో ప్రతి నిమిషం ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యులకు గుర్తింపు ఇచ్చే విధంగా ప్రభుత్వం చొరవ చూపాలన్నారు.ఆర్.ఎం.పి,పి ఎంపిలకు పారామెడికల్ బోర్డు ద్వారా శిక్షణా తరగతులు ఏర్పాటు చేసి పూర్తిస్థాయి శిక్షణ ఇచ్చి ప్రాథమిక వైద్యం చేసుకొనేందుకు సర్టిఫికెట్లు అందజేయాలన్నారు.ఈ మహాసభకు విశిష్ట అతిథులుగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి కొంగలేటి శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి మంత్రి వాకిటి శ్రీహరి,డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ,ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ఖమ్మం జిల్లా డీఎంహెచవతీఛ డాక్టర్ రామారావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడిషనల్ డీఎంహెచవతీఛ డాక్టర్ సైదులు, అనుభవ వైద్యుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు చొప్పరి శంకర్ ముదిరాజ్ తో పాటు పలువురు రాష్ట్ర నాయకులు పాల్గొంటారన్నారు. ఈనెల 25న జరిగే మహాసభకు ఉమ్మడి ఖమ్మం ఉమ్మడి వరంగల్ జిల్లాల నుండి గ్రామీణ వైద్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతారావు వెంకటాచారి,జిల్లా ఉపాధ్యక్షులు నెమలికొండ మణికుమార్,నారపోగు సుదర్శన్ నాయకులు ఐ వెంకటేశ్వర్లు బి భాస్కర్,రవి ప్రసాద్,రాజశేఖర్, నరసింహారావు,బి నాగేశ్వరావు,తిరపయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం పై అవగాహన కల్పించాలి

**-అడిగిన సమాచారం 30 రోజులలో ఇవ్వాల్సిందే**
**-ఆర్టీఐ కమీషనర్ పీ.వీ.శ్రీనివాస్**



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్
సమాచార హక్కు చట్టం పై ప్రతీ ఒక్కరికి అవగాహన కల్పిస్తున్నామని చట్టం కమీషనర్ పీ.వీ.శ్రీనివాస్ పేర్కొన్నారు.మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...తాను బాధ్యతలు స్వీకరించిన తరువాత పెండింగ్ లో ఉన్న 17 వేల కేసులను పరిష్కరించినట్లు తెలిపారు.జిల్లాల వారీగా పర్యటించి పెండింగ్ లో ఉన్న కేసులను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఇప్పటికే 15 జిల్లాల్లో కేసులు పెండింగ్ లు లేకుండా చేసినట్లు తెలిపారు.చట్టం ఆదేశాలను తప్పకుండా అమలు చేయాల్సిందేనని పేర్కొన్నారు.అధికారులు పారదర్శకంగా పని చేసేందుకు చట్టం ను ఉపయోగించుకోవాలని సూచించారు.సమాచారం అడిగిన నెల రోజుల్లోనే సమాచారం అందించాలని ఆదేశించారు. సమాచారం ఇవ్వడంలో అధికారులు నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. సమాచారం చట్టం పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఆర్టిఐ ద్వారా వ్యక్తిగతం మినహా అన్ని సమాచారాలు ఇవ్వాల్సిందే అన్నారు.చట్టం అందరికీ ఒక్కటేనని అన్నారు. అక్కడక్కడ కొంతమంది బ్లాక్ మెయిల్ చేసి ఉండవచ్చు కానీ... అధికారులు భయపడాల్సిన అవసరం లేదన్నారు.వాస్తవాలు ఇవ్వడానికి ఎందుకు భయపడాలని అన్నారు. ప్రభుత్వం చట్టంను బలోపేతం చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.సమాచార హక్కు చట్టం పై విశ్వాసం పెంచేలా పనిచేస్తున్నట్లు తెలిపారు.సమస్యల పరిష్కారం కొరకు చట్టం వినియోగించుకోవాలని... అది వజ్రాయుధంగా ఉపయోగపడుతుందని అన్నారు.ఈ విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిటీ సభ్యులు జిల్లా శంకర్,అగ్రికల్చరల్ సొసైటీ సలహాదారులు నల్లమల్ల వెంకటేశ్వరరావు,చిర్రా రవి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘం ఆలిండియా మహాసభలను జయప్రదం చేయండి

**-దుగ్గి పాపారాణి**



కామేపల్లిసూర్య మేజర్ న్యూస్
ఈనెల 25వ తారీఖున హైదరాబాదులో జరగబోయే ఆల్ ఇండియా మహిళా సంఘం మహాసభలను జయప్రదం చేయాలని పింజరమడుగు గ్రామంలో జరిగిన మహిళా సంఘం సమావేశంలో దుగ్గి పాపారాణి మాట్లాడుతూ దేశంలో మహిళలపై జరుగుతున్న హత్య రాజకీయాలను అరికట్టాలని ఆమె పిలుపునిచ్చారు ఇప్పటికీ వయస్సుతో నిమిత్తం లేకుండా ఆగంతకాలు జరుగుతున్నాయని మహిళలపై జరుగుతున్న అన్యాయాలను అరికట్టాలని ఆమె పిలుపునిచ్చారు అందుకోసం ఇంటికి కో మహిళ ఊరుకో బండి హైదరాబాదు రండి ఈ కార్యక్రమంలో కిన్నెర ఉపేంద్ర పత్రి కోటమ్మ పద్మ కిన్నెర రత్నకుమారి దేవకి డి భాను ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఏడాదిలో మధిర అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తి

**- సుచి శుభ్రత తో కూడిన నగరంగా మధిరను మార్చడమే నా లక్ష్యం**

**- ఇందిరమ్మ చీరల పంపిణి కార్యక్రమంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

స్వయం సహాయక సంఘాల మహిళలకే కాకుండా అర్హులైన మహిళలందరికీ ఇందిరమ్మ చీరల పంపిణీ జరుగుతుందని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం మధిర మున్సిపాలిటీ పరిధిలోని జిలుగుమాడు డివిజన్లో ఆయన చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఒక్క రోజే మధిర మున్సిపాలిటీ పరిధిలో 10,272 చీరల పంపిణీ చేశారు. మధిర మున్సిపాలిటీ పరిధిలో ఐదు వేల మంది స్వయం సహాయక సభ్యులు ఉన్నారని, మరో 5000 మంది చేరాల్సిన అవసరం ఉందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా చేరితే వడ్డీ లేని రుణాలతో పాటు అనేక ఆర్థిక ప్రయోజనాలు కలుగుతాయన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ఏడాది కాలంలో పూర్తి అవుతాయని, సుచి శుభ్రత తో కూడిన నగరంగా మధిరను మార్చడమే తన లక్ష్యమని డిప్యూటీ సీఎం తెలిపారు. కొత్త ఇల్లు



కట్టుకునేటప్పుడు ఇసుక, కంకర, సిమెంటు వస్తువులు పనులతో వాతావరణం గందరగోళంగా ఉంటుందని, ఇల్లు పూర్తయిన తర్వాత హాయిగా అనిపిస్తుందని అదేవిధంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల క్రమంలో కొంత ఇబ్బంది కలుగుతుందని అందరూ గుర్తించి, సహకరించాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇళ్లలోని మరుగుదొడ్ల నుంచి వచ్చే కలుషిత నీరు పైపుల ద్వారా బయటికి పంపించి ట్రీట్మెంట్ చేస్తారని ఈ క్రమంలో రోడ్లు పగలగొట్టి మధ్యలో పైపులు వేయడం తప్పదని తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తయిన తర్వాత మధిర పట్టణం మొత్తం కొత్త సిసి రోడ్ల నిర్మాణం చేస్తామని



తెలిపారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, రేషన్ కార్డ్ ఆధారంగా మధిర పట్టణంలోని 22 వార్డుల్లో 10272 ఇందిరమ్మ చీరెల పంపిణీ మంగళవారం జరగనున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్క మహిళకు ఇంటింటికి తిరిగి ఇంటి వద్దనే ఇందిరమ్మ చీరెలు అందజేయనున్నట్లు తెలిపారు. మహిళల ఆత్మగౌరవం పెంచి, ముందుకు వెళ్లే విధంగా చర్యలు చేపడుతున్నట్లు అదనపు కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మధిర మునిసిపల్ కమీషనర్ సంపత్ కుమార్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఏ. శ్రీనివాస్, ఇడి ఎస్సి కార్పొరేషన్ నవీన్ బాబు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతీ ఒక్కరి భాగస్వామ్యంతో ఉద్యమంలా సాగాలి

**-'అరైవ్ అలైవ్'ఒక నినాదం కే పరిమితం కాదు... ,-పోలీస్ కమిషనర్ సునీల్ దత్**







**ఖమ్మం (సూర్య బ్యూరో):**

'అరైవ్ అలైవ్' అనేది కేవలం ఒక నినాదంగా పరిమితం కాకుండా, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతో ఒక ఉద్యమంలా ముందుకు సాగాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.రోడ్డు ప్రమాదాల కారణంగా జరుగుతున్న ప్రాణనష్టాన్ని తగ్గించి, ప్రతి ప్రయాణికుడు సురక్షితంగా గమ్యానికి చేరాలనే ఉద్దేశంతో తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన'అరైవ్ అలైవ్' అనే ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి వ్యక్తి సురక్షితంగా ఇంటికి చేరాలన్న ఆశ వారి కుటుంబ సభ్యుల్లో ఉంటుందని, రోడ్డు ప్రమాదాల్లో ప్రాణ నష్టం జరిగితే, ఆ కుటుంబాల బాధను ఎవరూ తీర్చలేరని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలు యాదృచ్ఛికంగా జరగవని, మన నిర్లక్ష్యం, అతివేగం వల్లే ఎక్కువగా జరుగుతాయని తెలిపారు. ప్రధానంగా మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అనేక కుటుంబాలు తమ ప్రధాన ఆదారాన్ని కోల్పోయి వీధిన పడుతున్నాయని, వాహనాల డ్రైవర్లు ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానానికి చేర్చే బాధ్యతను గుర్తుంచుకోవాలని తెలిపారు. మొబైల్ ఫోన్ వినియోగం, అతివేగం, రాంగ్ రూట్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ చేయవద్దని విజ్ఞప్తి చేశారు. మీ కోసం మీ కుటుంబ సభ్యులు ఇంటివద్ద ఎదురు చూస్తున్నారు అనే విషయాన్ని గుర్తుంచుకొని జాగ్రత్తగా ప్రయాణాలు చేయాలని సూచించారు.ప్రస్తుతం జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గణాంకాలను పరిశీలిస్తే, ఎక్కువ శాతం ప్రమాదాలు మానవ



నిర్లక్ష్యం వల్లే జరుగుతున్నాయని తెలిపారు. గ్రామాలు, పట్టణాలు, మండల కేంద్రాలు, జాతీయ రహదారులు, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్లు, ఆసుపత్రులు, పరిశ్రమలు, మార్కెట్ ప్రాంతాలు, దేవాలయాలు, ప్రార్థనా మందిరాలు, ఫంక్షన్ హాళ్లు వంటి చోట్ల ప్రజలను నేరుగా కలుసుకుని అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. విద్యార్థులు, యువతే మార్పుకు నాంది రోడ్డు భద్రతపై యువతలో చైతన్యం వస్తే సమాజం మొత్తం మారుతుందన్న నమ్మకంతో విద్యార్థులు, యువకులపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నామని తెలిపారు.



# దాసరి వీరభద్రం కుటుంబాన్ని ఓదార్చిన కురుమ సంఘం నాయకులు..

**తిరుమలాయపాలెం సూర్య (మేజర్ న్యూస్)**





మండలపరిధిలోని కొక్కిరేణి గ్రామానికి చెందిన కురుమల కులపెద్ద దాసరి వీరభద్రం అనారోగ్యంతో మంగళవారం మృతిచెందారు.ఆయన మృతి చెందిన విషయం తెలుసుకున్న ఖమ్మం జిల్లా కురుమ సంఘం నాయకులు చిన్నం మల్లేశం, మాయార గంగయ్య, పగడాల. మధు గ్రామానికి చేరుకొని మృతుడు వీరభద్రం భౌతికాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు .మృతికి గల కారణాలు కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. మృతునికి ముగ్గురు కుమారులు ఉన్నారు.అనారోగ్యంతో బాధపడుతూ గత ఐదు సంవత్సరాల క్రితం మృతిచెందారు. మృతుని భార్య సామ్రాజ్యం,కుమారులు దాసరి శ్రీను,లింగయ్య లను ఓదార్చి ధైర్యంగా ఉండాలని తెలుపుతూ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.నివాళులు అర్పించిన వారిలో సంఘం జిల్లా నాయకులు దొడ్డి సాంబయ్య, తుప్పతి శ్రీను, ఉలవ రామారావు,కల్లం వీరయ్య,యలకొండ శ్రీను, సాంబశివరావు,నరసయ్య తదితరులు పాల్గొని నివాళి అర్పించారు.

# మధిర నియోజకవర్గం సీనియర్ నాయకులు సూరంశెట్టి

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**



భాస్కరరావు ని పరామర్శించిన కాంగ్రెస్ జిల్లా నాయకులు.. ఎర్రుపాలెం నందు వారి స్వగృహంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు మున్నూరు కాపు సీనియర్ నాయకులు సూరంశెట్టి భాస్కరరావును పరామర్శించిన కాంగ్రెస్ జిల్లా నాయకులు శెట్టి రంగారావు, పసుపులేటి దేవేందర్ మరియు కనిశెట్టి నర్సయ్య తదితరులు.. రాజకీయంగా మరియు కుల సంఘంగా సుదీర్ఘ అనుబంధం వున్న నేపధ్యం వారిది.. వారి ఇంటికి వెళ్లి రాజకీయ మరియు సంఘం విషయాలు చర్చించి వారితో ఒక రెండు గంటలు గడిపటం జరిగింది.. వారి ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని సంఘం పనులలో మళ్ళీ చురుకైన పాత్ర వహించాలని కోరారు.

## విద్యార్థినీ విద్యార్థులు పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి..

**-ఎయిర్ పోర్ట్ అథారిటీ ఏజీఎం**

సింగరేణి సూర్య మేజర్ న్యూస్





సింగరేణిటకారేపల్లి జనవరి 20ఉ మండలంలోని పాఠశాలల్లో విద్యార్థులు పట్టుదలతో ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని ఎయిర్ పోర్ట్ అథారిటీ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ గంగావత్ వెంకన్న అన్నారు మంగళవారం సింగరేణి మండలం గేటు కారేపల్లి ఆశ్రమ పాఠశాలలో హెచఎవతీచం టి.వెంకటరమణ అధ్యక్షతన కామేపల్లి కారేపల్లి మండిద్యార్థినుకు లకు కెరియర్ గైడెన్స్ మోటివేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎయిర్పోర్ట్ అథారిటీ ఏజీఎం వెంకన్న మాట్లాడుతూ జీవితంలో ఉన్నత స్థాయి ఎదగడానికి పదవ తరగతి తొలిమెట్టున్నారు.పదవ తరగతి అనంతరం విద్యార్థులు తమకు ఆసక్తి ఉన్న రంగాలను ఎంచుకోవడం ద్వారా ఉన్నత స్థాయికి ఎదగవచ్చని తెలిపారు.పరీక్షల సమయం వచ్చిందని ఎలాంటి ఆందోళన చెందకుండా పాఠ్యాంశాల పునర్చరణ చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో రాములు, ఉపాధ్యాయులు నెహ్రూ , భాస్కరరావు,తులసీదాస్ ఇస్లావత్ హచ్యా నాయక్,బాలు, సక్రాం,బానోత్ మోహన్ నాయక్ ,కనకదుర్గ, ప్రమీల,కళ్యాణి, ద్రౌపతి,మోహన్,పాల్గొన్నారు.

## భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీ పాలకవర్గ సమావేశం....

**-ప్రజా అవసరాలకు అనుగుణంగా పనిచేసి తీర్మానాలు చేయాలి.. సర్పంచ్ హీరాలాల్**

సింగరేణి సూర్య మేజర్ న్యూస్



సింగరేణిటకారేపల్లి జనవరి 20 సిం గరేణి మండలం భాగ్యనగర్ తండా గ్రామ పంచాయతీలో మంగళవారం పాలకవర్గ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలోరెండు రోజుల క్రితం నిర్వహించిన గ్రామ సభలో ప్రతిపాదించిన గ్రామ ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకొని ప్రజా అవసరాల గుణంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు తీర్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పెండ్ర అనిల్ కుమార్, ఉప సర్పంచ్ గుగులోత్ బిక్కులాల్,వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## నర్సరీ పనులను ప్రారంభించిన ఉపసర్పంచ్ మారగాని అశోక్..

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-



మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ నర్సరీ పనులను మంగళవారం ఉపసర్పంచ్ మారగాని అశోక్ ప్రారంభించారు. ఆయన భూమి పూజ చేసి మట్టితో నింపిన సంచులో మొక్కలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన విత్తనాలు నాటి, లక్ష్యానికి అనుగుణంగా పూలు, పండ్ల మొక్కలను పెంచాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా నాటిన ప్రతి మొక్కను సంరక్షించడం అందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పఠాన్ యూనిస్ ఖాన్, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ ఎస్ శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ పి శంకర్, వన సేవకురాలు కే వెంకట రంగమ్మ, పంచాయతీ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# మైనార్టీ గురుకులాల ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలి..

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
-వసతి సౌకర్యంతో కూడిన ఉచిత నాణ్యమైన విద్య ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి
-కలెక్టరేట్ నందు మైనారిటీ గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్లకు సంబంధించిన పోస్టర్?ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం (సూర్య బ్యూరో):

జిల్లా మైనార్టీ గురుకుల పాఠశాలల ప్రవేశాల కోసం, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో చేరాలనుకునే వారు వెంటనే ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పేర్కొన్నారు.తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్?స్టిట్యూషన్స్ సొసైటీ (ం+వీ=జు×రా) ఆధ్వర్యంలో 2026--27 విద్యా సంవత్సరానికి గాను మైనారిటీ గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్లకు సంబంధించిన పోస్టర్?ను మంగళవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మైనారిటీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో గురుకుల విద్యాలయాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. అర్హత కలిగిన మైనారిటీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అడ్మిషన్ల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా నిర్వహించబడుతుందని అన్నారు.ఇంటర్మీడియట్ తో పాటు, 6, 7, 8 తరగతుల్లో ఉన్న బ్యాక్? లాగ్ ఖాళీలను కూడా భర్తీ చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ అడ్మిషన్లకు సంబంధించి గడువులోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎం.డి. ముజాహిద్, తెలంగాణ మైనారిటీ విద్యాసంస్థల ప్రాంతీయ కో ఆర్డినేటర్ ఎం.జె. అరుణ కుమారి, గురుకుల పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్ లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మేడారం చరిత్రలో సువర్ణాధ్యాయం

-వెయ్యేళ్లు నిలిచేలా అభివృద్ధి
-దక్షిణాది కుంభమేళాకు జాతీయ స్థాయి గుర్తింపు
-సీఎం రేవంత్ రెడ్డి దే ఆ ఘనత
-పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)-

ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర, దక్షిణాది కుంభమేళాగా పేరుగాంచిన మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర నిర్వహణకు, శాశ్వత అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం రూ 251 కోట్లు కేటాయించి,చరిత్రలో నిలిచిపోయేలా అభివృద్ధి చేయడం పట్ల పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు.మేడారంలో నూతనంగా నిర్మించిన గద్దెలను ముఖ్యమంత్రి ప్రారంభించిన సందర్భంగా ఎమ్మెల్యే పాయం ఒక ప్రకటన విడుదల చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా, కేవలం తాత్కాలిక ఏర్పాట్లకే పరిమితం కాకుండా, రాబోయే వెయ్యేళ్ల వరకు చెక్కుచెదరని విధంగా రాతి కట్టడాలతో శాశ్వత నిర్మాణాలు చేపట్టడం సీఎం రేవంత్ రెడ్డి దూరదృష్టికి నిదర్శనమన్నారు. రూ.251 కోట్లతో మేడారం రూపురేఖలు మార్చడం ద్వారా తల్లుల చరిత్రను చిరస్థాయిలో నిలిపారని కొనియాడారు.సమ్మక్క-సారలమ్మ జాతర కేవలం తెలంగాణకు మాత్రమే పరిమితమైనది కాదని,ఇది దేశంలోని వివిధ రాష్ట్రాల భక్తులు విశ్వసించే మహా జాతర అని అన్నారు. కుల, మత, ప్రాంతాలకు అతీతంగా కోట్లాది మంది భక్తులు తరలివచ్చే ఈ పండుగను ఒక జాతీయ ఉత్సవంగా పరిగణించి ఏర్పాట్లు చేయడం అభినందనీయమన్నారు. మేడారం జాతరను ఇంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని అభివృద్ధి చేసినందుకు కేవలం ఆదివాసీలే కాకుండా.. దేశం నలుమూలల నుండి వచ్చే కోట్లాది మంది భక్తులంతా సీఎం రేవంత్ రెడ్డి ని హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. సామాన్య భక్తుడిలా కుటుంబ సమేతంగా వచ్చి, తులాభారం వేసి మొక్కులు చెల్లించడం ద్వారా సీఎం భక్తిభావానికి,సంప్రదాయానికి పెద్దపీట వేశారన్నారు. మేడారం ప్రాంగణం,స్వాగత ద్వారాలు,జంపన్న వాగు స్నానఘట్టాలు ,సెంట్రల్ లైటింగ్ వంటి ఏర్పాట్లు భవిష్యత్ తరాలకు ఆదర్శంగా ఉన్నాయని పేర్కొన్నారు. మేడారం అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, అలాగే మంత్రులు సీతక్కకి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి సమస్త భక్తజనం తరఫున, పినపాక నియోజకవర్గ ప్రజల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అయన పేర్కొన్నారు.

## క్రికెట్ విజేతలకు బహుమతి ప్రధానోత్సవం

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :



ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి లోని తాళ్ళేసి తండ వద్ద సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాలేరు నియోజకవర్గం క్రికెట్ టోర్నమెంట్ మంగళవారంతో ముగిసింది. ఈ సందర్భంగా విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు కార్యదర్శి దండి సురేష్ బహుమతులను ప్రధానోత్సవం చేశారు.. మొదటి బహుమతి గెలుచుకున్న పెద్ద తండా టీంకు రూ. 30 వేల తో పాటు ట్రోఫీ, ద్వితీయ బహుమతి గెలుపొందిన తాళ్ళేసి తండా టీంకు రూ 15000 ట్రోఫీ తృతీయ బహుమతి గెలుపొందిన రేగులతండా టీంకు రూ పదివేల నగదు ట్రోఫీ అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కరరావు, వెంపటి సురేందర్, ఏఐవైఎఫ్ జిల్లా నాయకుడు మొహమ్మద్ గౌస్ పాషా, మండల నాయకుడు మెడకంటి పెద్ద వెంకటరెడ్డి , శాఖ సెక్రెటరీ ధరావత్ కృష్ణ, పోటీ నిర్వహకుడు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## వైరాఎమ్మెల్యేకి ఆహ్వాన పత్రం అందించిన:- విశ్రాంత ఉద్యోగులు

వైరా సూర్య ఆర్సి :--



వైరాఎమ్మెల్యేకిపెన్షనర్ల సదస్సుకు ఆహ్వానం అందించిన వైరా మండల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం తేదీ 28.01.2026న ఉదయం 10 గంటలకు వైరా సాయి నగర్ షిరిడి సాయి కళ్యాణ మండపం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం వైరా మండల శాఖ వారిచే నిర్వహించనున్న పెన్షనర్ల సదస్సుకు. వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాన్యశ్రీ మాలోత్ రాందాస్ నాయక్ కి, వైరా మండల శాఖ అధ్యక్షులు చల్లా కృష్ణారావు, గౌరవ అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ. గౌరవ సలహాదారులు టీ.వీ. కృష్ణయ్య సూరి. ఆర్థిక కార్యదర్శి సామినేని వెంకటేశ్వర్లరావు. ఆహ్వానం తెలియజేస్తూ.. వారిని ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్యక్రమమును జయప్రదం చేయగలరని కోరనైనది.

# రామచంద్రుడు అనుగ్రహంతోనే సుఫలా యాత్ర

-ఎలాంటి రాజకీయ, స్వప్రయోజనాలు లేవు

-మానవులు ఆలోచన చెడితే... జీవితమంతా విషమే

-రైతులకు,భూమికి, సమాజం క్షేమం కోసమే యాత్ర

-సిద్ధార్ధ యోగ విద్యాలయం వద్ద యాత్ర ప్రారంభించిన

-చిన్నజీయర్ స్వామి







**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

అందరికి ఆరోగ్యం...భూమికి, రైతులకు,సమాజం కోసమే సుఫలా యాత్ర ను చేపట్టినట్లు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి పేర్కొ న్నారు.నేలకొండపల్లి మండల కేంద్రంలోని సిద్ధార్ధ యోగ విద్యా లయంలో మంగళవారం పాదయాత్ర ను ప్రారంభించారు.తొలుత జరి గిన సభలో ఆయన మాట్లా డుతూ... రామచంద్రుడు అనుగ్రహం తోనే నేలకొండపల్లి నుంచే సఫలా యాత్ర ను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.ఈ యాత్రలో ఎలాంటి రాజకీయాలు, స్వప్రయోజనాలు లేవన్నారు.సుఫలా అయినా భూమిని నిష్ఫలంగా చేసే యంత్రాన్ని మనమే మార్చుకోవాలని అన్నారు. మనందరినీ పోషించే భూమిని రెండు మూడు పంటలు పండిస్తే తాగడానికి కూడా నీరు దొరకని పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. అత్యాశ ఉంటే సమూల నాశనమే అన్నారు. మానవులు ఆలోచన చెడితే జీవితమంతా విషమే అన్నారు. మనిషికి కావలసిన వాటిని అందిస్తున్న ప్రకృతిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గాలిని,నీటిని,నేలను,మనిషి పాడు చేస్తున్నాడని అన్నారు. 250 ఏళ్లకు పూర్వమే పకృతిపై దాడి జరుగుతుందని అన్నారు. ప్రతి వస్తువులో మానవుడు ఉన్నాడని అన్నారు. పకృతి బాగున్నపుడే మనిషి బాగుంటాడన్నారు. మనిషి ఒంటరి జీవి కాదని... సంఘజీవి అన్నారు. సర్వసేవ చేసినప్పుడే మాధవశావ చేసినట్లు అన్నారు. పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే మంచి భూమి,మంచి నీరు ఇవ్వాలని అన్నారు. రైతులకు



భూమికి సమాజం కు క్షేమం కలగాలని దేశంతో శు భలయాత్రను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.ప్రకృతి గోవులను,భూమాతను కాపాడుకోవా ల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.వాటిని నాశనం చేసి...మన తరాలను నాశనం చేసుకోవద్దని సూచించారు.అందరూ ఆరోగ్యంగా ఉం డాలని... కుటుంబాలు బాగుండాలని ముందుకు సుపలా యాత్రను చేపట్టినట్టు తెలిపారు.యోగ విద్యాలయం నుంచి... రామదాసు మం దిరం వరకు పాదయాత్ర... సిద్ధార్ధ యోగ విద్యాలయం నుంచి రామ దాసు ధ్యాన మందిరం వరకు నేలకొండపల్లి నుంచి సుపల యాత్రలో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.ఈ యాత్రలో ఎలాంటి రాజకీయాలు సుప్రయోజనాలు లేవన్నారు.అయినా భూమిని నిష్ఫలంగా చేసే యాత్రని మనమే మార్చుకోవాలని అన్నారు. మన అందరిని పోషించే భూమిని రెండు మూడు పంటలు పండిస్తే తాగడానికి కూడా నీరు దొరకని పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. అత్యాశ ఉంటే సమూల నాశనమే అన్నారు. మానవులు ఆలోచన చెడిచే జీవితమంతా విషయమే అన్నారు. మనిషికి కావలసిన వాటిని అందిస్తున్న ప్రకృతిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గాలిని నీటిని నేలను మనిషి పాడు చేస్తున్నాడని అన్నారు.250 ఏళ్లకు పూర్వమే ప్రకృతి పై దాడి జరుగుతుందని అన్నారు. యోగ విద్యాలయం నుంచి రామదాసు మందిరం వరకు పాదయాత్ర... సిద్ధార్ధ యోగ విద్యాలయం నుంచి రామదాసు ధ్యాన మందిరం వరకు సుఫలా యాత్రను నిర్వహించారు. ఆయన వెంట పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. రామదాసు మందిరంలో ఘనంగా స్వాగతం పలికారు.మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామదాసు జయంతి ఉత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు. రామదాసు కాంశ్య విగ్రహం కు నివాళులు అర్పించారు. అనంతరం ఆడిటోరియంలో ప్రసంగించారు.100 ధ్యాన రకాలను ప్రదర్శించారు. సేంద్రీయ పద్ధతిలో పండించిన కూరగాయలు పండ్లను ప్రదర్శించారు. గోవుల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ కళారూపాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆర్టిఐ కమిషనర్ పీవీ శ్రీనివాస్, సిపిఐ జాతీయ నాయకులు కే నారాయణ,నల్లమల్ల వెంకటేశ్వరరావు,డాక్టర్ కే వై రామచంద్రరావు, వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు,భక్తులు,వ్యవసాయ ప్రేమికులు తదితరులు పాల్గొన్నారు.

# జంక్షన్ల వద్ద ప్రమాదాల నియంత్రణకు పూర్తి స్థాయి చర్యలు...

-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

-సురక్షిత డ్రైవింగ్ తో రహదారి ప్రమాదాలను నివారించవచ్చు

-ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

-కలెక్టరేట్ లో రోడ్డు భద్రత కమిటీ చర్యల పురోగతిపై సమీక్షించిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

జిల్లాలో ప్రమాదాలు అధికంగా జరిగే 30 జంక్షన్ ల వద్ద ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.మంగళవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ నందు జంక్షన్ లు, ప్రధాన రహదారులపై జరిగే ప్రమాదాల నివారణకు రోడ్డు భద్రత కమిటీ చేపట్టిన చర్యల పురోగతిపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో 30 జంక్షన్ లలో 50 శాతం పైగా ప్రమాదాలు జరుగుతున్నట్లు గుర్తించామని, జంక్షన్ల వద్ద రోడ్డు భద్రతా ప్రమాణాలు చేపడితే ప్రమాదాలు నియంత్రించవచ్చని అన్నారు.30 జంక్షన్ల వద్ద వాహనాల వేగం తగ్గించేందుకు రంబుల్ స్ట్రిప్స్, లేన్ మార్కింగ్, రాత్రి వేళల్లో సరిగ్గా కనిపించేందుకు ఏర్పాట్లు, ఆక్రమణల తొలగింపు, జీబ్రా క్రాసింగ్, సైన్ బోర్డ్స్, బ్లింకర్స్ ఏర్పాటు వంటి చర్యలు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రోడ్డు భద్రత మాసోత్సవాల కార్యక్రమంలో 30 జంక్షన్ల వద్ద రోడ్డు భద్రతా చర్యలు చేపట్టడం ప్రాధాన్యతగా తీసుకోవాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలలో ఒక వ్యక్తి చనిపోతే ఒక కుటుంబం తీవ్రంగా ప్రభావితం అవుతుందని, దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్క అధికారి ప్రత్యేక శ్రద్ధ పెట్టి జంక్షన్ ల వద్ద అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆరచవతీతీచ ఏ. పద్మశ్రీ, నేషనల్ హైవే ఇఇ యుగంధర్, పిడి దివ్య, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సెల్ టవర్ నిర్మాణ పనులను ఆపాలి..

-నిర్మాణ పనులు ఆపకపోతే దీక్ష కార్యక్రమం చేపడతామన్న గ్రామస్తులు.





**వైరా సూర్య ఆర్సి :---**

వైరా మండలం కేజీ సిరిపురం గ్రామంలో సెల్ టవర్ పనులు నిలిపివేయాలంటూ గ్రామస్తులు ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ కూలి పనులు చేసుకుని ఇల్లు గడుపుకునే మేము మా కుటుంబాల ఆరోగ్యాలతో చలగాటాలు ఆడుతున్నారా అంటూ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తు నిరసన తెలిపారు. అనుమతులు లేకుండా గ్రామ సమీపం లో సెల్ కంపెనీ టవర్ ఏర్పాటుకు పనులు చేపడుతోందని, వీటిని నిలుపుదల చేయాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు.ఈ మేరకు మంగళవారం పనుల వద్ద నిరసన తెలిపారు. సెల్ టవర్ నిర్మించే దగ్గర్లో స్కూలు, మసీదు, వాటర్ ట్యాంకు, పశువులు,మేకల పెంపకం మరియు నివాసాల నడుమ టవర్? ఏర్పాటు చేస్తున్నారు. ఈ నిర్మాణం వల్ల అనారోగ్యం బారిన పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కూలి పనులు చేసి జీవనం సాగిస్తున్న మా ఆరో గ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు స్పందించి టవర్ పనులను నిలుపుదల చేయాలని గ్రామస్తులు కోరారు.

# సిపిఐ రాష్ట్ర కార్యదర్శి డి రాజా ని ఘనంగా సన్మానించారు

**-వినతిపత్రం సమర్పించిన ఆర్పివి జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి.**

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**



దేశంలో పర మత దూషణలు పరమతలపై దాడులు గత కొన్నిఏ ళ్ళుగా జరుగుతున్న సందర్భంగా బహిరంగ ప్రదేశాల్లో రాజకీయ వేదికల పైన కొందరు ఉద్దేశపూర్వకంగా పర మ తాన్ని నిందిస్తూ ఓట్ల రాజకీయాలు చేస్తూ పరమతా లపై దాడులు చేస్తూ. చేయిస్తూ ఆస్తి ప్రాణ నష్టాలు గావించి ఈ దేశంలో లబ్ధి పొందాలని దురుద్దేశంతో ప్రసంగాలు చేస్తున్న వేళ వీటిని అత్యవసరంగా నిరోధించాల్సిన సమయం ఆసన్నమైందని రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ. సిపిఐ జాతీయ కార్యదర్శి డి రాజా ను , ఖమ్మంలో సిపిఐ శత వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఖమ్మంలో జరుగుతున్న జాతీయ కార్యవర్గ సమావేశం జరుగుతున్న కాన్ఫరెన్స్ హాల్ వద్దకు వెళ్లి వినతి పత్రం అందచేసారు వ్యతిరేకంగా హేట్ స్పీచ్ హేట్ క్రైమ్స్ కి వ్యతిరేకంగా భారతదేశ వ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీల వారితో చట్టం చేయించే విధంగా ప్రయత్నం చేయాలని కోరడమైనది కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం హేట్ స్పీచ్ హేట్ క్రైమ్స్ వ్యతిరేకంగా చట్టం చేయడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆ దిశగా చట్టం చేయాలని ఆలోచిస్తున్న తరుణంలో ఇలాంటి మంచి ఆలోచనను దేశవ్యాప్తంగా తీసుకెళ్లాల్సిన అవసరం సిపిఐ జాతీయ కార్యదర్శి డి రాజా గారిపై ఉందని వారికి తెలియజేస్తూ శాలువాలతో ఘనంగా సన్మానించడమైనది. సిపిఐ జాతీయ కార్యదర్శి డి రాజా మాట్లాడుతూ హేట్ స్పీచ్ హేట్ క్రైమ్ వ్యతిరేకంగా చట్టాలు చేయాల్సిన అవసరం వచ్చిందని వాటి వ్యతిరేకంగా సిపిఐ పార్టీ గత వందేళ్లుగా పోరాడుతుందని ఇకముందు కూడా బడు బడుగు బలహీన మైనార్టీ వర్గాలకు సిపిఐ పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక మోమినస్ గౌరవ సలహాదారులు సయ్యద్ ఇస్మాయిల్. పాలేరు నియోజకవర్గం బాధ్యులు నజీరుద్దీన్ నేలకొండపల్లి రాజ్యాంగ పరిరక్షణ వేదిక అధ్యక్షులు ఎస్కే సుభాని కూసుమంచి రాజ్యాంగ పరిరక్షణ వేదిక అధ్యక్షులు కలీం తిరుమలయపాలెం మండల అధ్యక్షులు సయ్యద్ సైదా నిజాంపేట్ రాజ్యాంగ పరిరక్షణ వేదిక కార్యదర్శి అహ్మద్ పాషా. గౌరవ సలహాదారులు హబీబ్. జాఫర్. రషీద్ ఖాన్. జబ్బర్. సుభాని. రహీం. రాజ్యాంగ పరిరక్షణ వేదిక టూటౌన్ బాధ్యులు అల్లా బకాష్ తదితరులు హేట్ స్పీచ్ హేట్ క్రైమ్ కి వ్యతిరేకంగా ఈ దేశంలో చట్టాలు చేయాల్సిన అవసరం ఉందని వినతిపత్రం సమర్పించిన వారిలో ఉన్నారు

# ఖమ్మం జర్నలిస్టులకు కేటాయించిన భూమికి సుప్రీం కోర్టు తీర్పు వర్తించదు

**-: మీడియా అకాడమీ చైర్మన్**





**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**

ఖమ్మం జిల్లాలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం గత ప్రభుత్వం ప్రత్యేక జీవో, క్యాబినెట్ ఆమోదంతో కేటాయించిన 23.02 ఎకరాల భూమికి సుప్రీంకోర్టు తీర్పు వర్తించదని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. టిడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు టి. సంతోష్ చక్రవర్తి ఆధ్వర్యంలో జిల్లా కమిటీ సమర్పించిన వినతిపత్రానికి స్పందిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.సీపీఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఖమ్మం నగరంలోని స్థానిక ఎస్.ఆర్. గార్డెన్?లో జర్నలిస్టుల బృందాన్ని కలిసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య స్థానిక మంత్రుల స్థాయిలోనే పరిష్కారమయ్యే అంశమని, ఇందుకు తన పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు విలాసం కాదని, జీవన భద్రతకు సంబంధించిన మౌలిక అవసరమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు టి.ఎస్. చక్రవర్తి మాట్లాడుతూ, 23.02 ఎకరాల భూమిపై సుప్రీంకోర్టు తీర్పు వర్తిస్తుందన్న అయోమయం మీడియా అకాడమీ చైర్మన్ వ్యాఖ్యలతో పూర్తిగా తొలగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు కాలయాపన లేకుండా భూమిని జర్నలిస్టులకు అప్పగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, జిల్లా కోశాధికారి అర్వపల్లి నగేష్, (టీబీజేఏ) జిల్లా అధ్యక్షులు వందనపు సామ్రాట్ గుప్తా, వీడియో జర్నలిస్ట్ అధ్యక్షులు ఉపేందర్, జిల్లా సంయుక్త కార్యదర్శి కుంభం రవి కుమార్ , పట్టణ అధ్యక్షులు గేంటెల కుమార్, కార్యదర్శి నాయిని స్వాతి, ఎలెక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షుడు ఎలుగోటి వెంకట్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్, కార్యదర్శి మల్లెల శిల్ప, సభ్యులు చిన్నంశెట్టి రాంబాబు, కరాటే వేణు, కొండలరావు, జగదీష్, మధు, కందరబోయిన నాగకృష్ణ, శ్రీధర్, సొందుమియా, కిరణ్, పొదిలపు సంతోష్ కుమార్, రాకేష్, వేములకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నితిన్ నబిన్ సారథ్యంలో బీజేపీకి నవశకం

**- ఖమ్మంలో అంబరాన్నంటిన సంబరాలు**

**-దేశహితమే ధ్యేయంగా పార్టీ బలోపేతం**

**- బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



భారతీయ జనతా పార్టీ నూతన జాతీయ అధ్యక్షులుగా నితిన్ నబిన్ బాధ్యతలు స్వీకరించడంతో ఖమ్మం జిల్లా బీజేపీ శ్రేణుల్లో నూతనోత్సాహం వెల్లివిరిసింది. ఈ శుభపరిణామాన్ని పురస్కరించుకుని మంగళవారం ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయంలో పండుగ వాతావరణం నెలకొంది. పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుని, టపాకాయలు కాల్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో పార్టీ పగ్గాలను నితిన్ నబిన్ చేపట్టడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కార్యాలయం మారుమోగేలా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ నితిన్ నబిన్ నియామకం పార్టీకి కొత్త శక్తిని అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమర్థవంతమైన నాయకత్వంలో, నితిన్ నబిన్ సారథ్యంలో బీజేపీ దేశవ్యాప్తంగా సరికొత్త శిఖరాలను అధిరోహిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కేవలం రాజకీయ అధికారమే కాకుండా దేశహితమే ప్రధాన ధ్యేయంగా బీజేపీ పనిచేస్తోందని, నూతన అధ్యక్షుల నేతృత్వంలో పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు తామంతా కృషి చేస్తామని తెలిపారు. ఖమ్మం జిల్లా పార్టీ పక్షాన నితిన్ నబిన్ కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన పలువురు సీనియర్ నాయకులు, వివిధ మోర్చాల బాధ్యులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని సంబరాల్లో పాలుపంచుకున్నారు.ఖమ్మం జిల్లా ప్రబారి భర్త మహిపాల్ రెడ్డి , ఏదో డివిజన్ కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ వేరెల్లి రాజేష్ రవి రాథోడ్, నగరికంటి వీరభద్రం సుబ్బారావు , శ్రీకృష్ణ రవి గౌడ్ బోయల వెంకట్, మనీ తదితరులు పాల్గొన్నారు

# పాస్టర్ ఫెలోషిప్ నూతన కమిటీ ఎన్నిక

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**



ఖమ్మం జిల్లా రాఘునాథ పాలెం మండల పాస్టర్ ఫెలోషిప్ నూతన కమిటీని మండల అధ్యక్షుడిగా పాస్టర్ జి రత్నం ఆధ్వర్యంలో ఎన్నిక చేయడం జరిగినది .

ప్రధాన కార్యదర్శిగా పాస్టర్ కే సురేష్ , ట్రెజరర్ కే సామ్యేల్ , గౌరవ అధ్యక్షులు పాస్టర్ మంద సంజీవరావు , గౌరవాధ్యక్షులు పాస్టర్ బోడ దానియేలు , ముఖ్య సలహాదారుడు పాస్టర్ నందిపాటి అభిషేక్ , ఉపాధ్యక్షులు పాస్టర్ ఎల్ జీవరత్నం , కోశాధికారి పాస్టర్ చిలుముల డేవిడ్ లు . ఈసీ నెంబర్స్ వై ఏసోబు , పి రామారావు లను ఎన్నిక చేయడానికి విచ్చేసిన ముఖ్య అతిథులు ఎం తిమోతి , పి ప్రశాంత్ , పాలు మూర్తి , దానియేలు .

# పలువురికి నివాళులు అర్పించిన బిఆర్‌యస్ నాయకులు..

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**



రఘునాథపాలెం మండలం రాంక్యా తండా గ్రామం బి ఆర్ యస్ కార్యకర్త మాలోత్ సుశీలఅనారోగ్యంతో మరణించారు.వారి పార్దివాదే హానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు కుటుంబ సభ్యులకు 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఖమ్మం కైకొండాయిగూడెం కమ్యూనిస్ట్ నాయకులు మేకల శేషిరెడ్డి అనారోగ్యంతో మరణించారు.వారి పార్దివాదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.కార్యక్రమంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వ్యక్తిగత సహాయకులు రవికిరణ్,మండల అధ్యక్షులు వీరునాయక్,కార్పొరేటర్లు జ్యోతి రెడ్డి,బుర్రి వెంకట్ కుమార్,సర్పంచ్ మూర్తి,వైస్ సర్పంచ్ రవి నాయకులు సూర్య,తారాచంద్,శ్రీను ,రాకేష్,సోందు పాషా,విజయ్ రెడ్డి,వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ బొగ్గుల అరుణ కుమారి మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం

**- బొగ్గుల భాస్కర్ రెడ్డితో ఫోన్లో మాట్లాడి పరామర్శించిన మాజీ ఎంపీ నామ**

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**



బి ఆర్ యస్ పార్టీ మధిర మండల ప్రధాన కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి మాతృమూర్తి, జాలిముడి గ్రామ మాజీ సర్పంచ్ బొగ్గుల అరుణ కుమారి మృతి పట్ల బి ఆర్ యస్ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. ఆమె గ్రామ సర్పంచ్ గా ప్రజలతో ఆత్మీయంగా మమేకం అవటం తో పాటు గ్రామ అభివృద్ధిలో చెరగని ముద్ర వేశారని కొనియాడారు. ఆమె కుమారుడు, బి ఆర్ యస్ పార్టీ మధిర మండల ప్రధాన కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డితో ఫోన్లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకోని పరామర్శించారు. ఆమె ఆత్మకి శాంతి కలగాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.